# జనసేన గెలుపు అనివార్యం

- జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వెల్తూరి నగేష్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఫిబ్రవరి 4:** మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తున్న స్థానాల్లో గెలుపు అనివార్యమని,ఇందుకోసం అందరూ కష్టపడి పని చేయాలని జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ వెల్తూరి నగేష్ తెలిపారు. తొర్రూర్ పట్టణంలోని 3వ వార్డులో జనసేన అభ్యర్థి తూర్పాటి సతీష్‌కు మద్దతుగా బుధవారం పట్టణంలోని 3వ వార్డులో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.జనసేన పార్టీ 3వ వార్డు అభ్యర్థి తూర్పాటి సతీష్ తో కలిసి నగేష్ మాట్లాడారు.మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జనసేన పోరాడుతుందని తెలిపారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పిలుపే శిరోధార్యంగా పట్టణ ప్రయోజనం కోసం మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను బరిలో దించామన్నారు. ప్రత్యర్థి పార్టీలు కాసులతో ఓటర్లను మభ్యపెడుతున్నాయని, జనసేన మాత్రం కేవలం భావోద్వేగం, భావజాలంతో మాత్రమే ఓట్లు అభ్యర్థిస్తుందని తెలిపారు. కేంద్రంలో,ఉమ్మడి రాష్ట్రాల్లో మంచి పలుకుబడి ఉన్న పవన్ కళ్యాణ్ ప్రధానిని ఒప్పించి పట్టణాల అభివృద్ధికి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తాడని తెలిపారు.జనసేన అభ్యర్థి సతీష్ మాట్లాడుతూ....తాను గెలిస్తే వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, ప్రజల కష్టసుఖాల్లో తోడు ఉంటానని హామీనిచ్చారు.గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్,ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ వార్డు అభివృద్ధిని మరిచిపోయాయన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ముఖ్య సలహాదారులు పస్తం లక్ష్మణ్, నాయకులు తోట శీను, తూర్పాటి అశోక్, తూర్పాటి శ్రీను, తూర్పాటి సంపత్, సాగర్ నర్కుటి సారయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగాన్ని త్యాగం చేసి... ప్రజాసేవ మార్గంలో అడుగులు

- 4వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా చేగూరి పుష్పమ్మ
- భారీ మెజార్టీతో గెలిపించాలని కుమారుడు చేగురి రాజేందర్ రెడ్డి అభ్యర్థన





**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి 04:** స్థిరమైన ప్రభుత్వ ఉద్యోగం అంటే చాలామందికి జీవిత భద్రత. కానీ కొందరికి మాత్రం ప్రజల కోసం పనిచేయడమే అసలైన సంతృప్తి. అలాంటి ఆలోచనతో పోలీస్ శాఖలోని ఉద్యోగాన్ని త్యాగం చేసి ప్రజాసేవ మార్గాన్ని ఎంచుకున్న కుటుంబం ఇప్పుడు మరోసారి ప్రజల ఆశీర్వాదం కోరుతోంది. షాద్ నగర్ మున్సిపల్ 4వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చేగూరి పుష్పమ్మ బరిలోకి దిగారు.ఆమెకు అండగా కుమారుడు మాజీ కౌన్సిలర్ చేగూరి రాజేందర్ రెడ్డి నిలిచారు.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగం కాదు ప్రజల నమ్మకమే మాకు ముఖ్యమని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారమే తమ రాజకీయ లక్ష్యమని, అందుకే సేవా పథాన్ని ఎంచుకున్నామని చెప్పారు. తమ కుటుంబానికి మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామని ఆయన విజ్ఞప్తి చేశారు.2014లో 4వ వార్డ్ కౌన్సిలర్‌గా ఎన్నికైన చేగురి రాజేందర్ రెడ్డి తన పదవీకాలంలో కాలనీ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధిదీపాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు.పదవి లేకున్నా ఎమ్మెల్యే శంకరన్న సహకారంతో సుమారు రూ.3 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు.ప్రజా సేవలో భాగంగా నిరుపేదలకు రెండు ఇండ్లు నిర్మించి అందజేయడం, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు.ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా చేగూరి పుష్పమ్మ మాట్లాడుతూ....ప్రజల సమస్యలే నా ప్రాధాన్యం.నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రతి సమస్యను వెంటనే పరిష్కరిస్తాను. 4వ వార్డ్‌ను ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడం నా లక్ష్యమని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, తన వెంట కుమారుడు చేగురి రాజేందర్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని తెలిపారు.సేవా స్ఫూర్తి, అనుభవం, ప్రజా విశ్వాసంతో ముందుకొస్తున్న చేగురి పుష్పమ్మ భారీ మెజార్టీతో గెలిపించాలని కుమారుడు రాజేందర్ రెడ్డి అభ్యర్థించారు.

# చిట్యాల ప్రజల చూపు కారు వైపు

- శేపూరి .జయమ్మ రవీందర్ గెలుపు ఖాయం
- మూడో వార్డు ఇన్చార్జ్ బొక్క. మాధవరెడ్డి
- రైతు సమన్వయ సమితి మాజీ మండలాధ్యక్షులు రామన్నపేట



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 4:** చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల్లో మూడో వార్డు అభ్యర్థి శేపూరి జయమ్మ రవీందర్ గెలుపు ఖాయం చిట్యాల మున్సిపాలిటీ ప్రజలు కెసిఆర్ అందించిన సంక్షేమ పథకాలను గుర్తుకు చేస్తూ ఈసారి తప్పకుండా కారు గుర్తుకు ఓటు వేస్తామని ముక్తకంఠంతో చెబుతున్నారు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య కోట్ల రూపాయలతో చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధి చేశారని కారు గుర్తుకు ఓటు వేయాలని మూడో వార్డు ఇంచార్జ్ బొక్క మాధవరెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించి మూడో వార్డు అభ్యర్థి శేపూరి జయమ్మ రవీందర్ ను గెలిపించాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్ సిరిపురం మాజీ ఉపసర్పంచ్ కోనూరు ముత్తయ్య గౌడ్ మాజీ ఎంపీటీసీ పున్నా. వెంకటేశంచిప్పలపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# తొర్రూరు మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి
- 1వ వార్డులో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఫిబ్రవరి 4:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తొర్రూరు మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం తొర్రూరు మున్సిపాలిటీలోని 1వ వార్డు బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు,ప్రముఖ గాయకుడు, కళాకారుడు,వీరముష్టి వీరభద్రేయ ప్రముఖ నాయకుడు రావుల పాపయ్యతోపాటు సుమారు 50 మందికి పైగా 1వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తాళ్లపెల్లి శ్రీలత రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అమలుకు ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీల నాయకులు కాంగ్రెస్లో చేరుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులలో టిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమన్నారు. వార్డులలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.1వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీలత రమేష్ గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. తొర్రూరు మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య,మాజీ వార్డు కౌన్సిలర్ బుసాని రాము, కాంగ్రెస్ నాయకులు చీకటి రమేష్ గౌడ్,బండారి యాకయ్య,కాటి కృష్ణ,సారంగి శంకర్, మిరియాల విజయ్, కుమార్,రావుల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సేవా కార్యక్రమాలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఫిబ్రవరి 4:** లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రామనర్సయ్య అధ్యక్షతన, దామెర సురేష్ – శ్రీదేవి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.**నిర్వహించిన కార్యక్రమాలు.** పాఠశాల విద్యార్థులకు చేయూత పాఠశాలలోని విద్యార్థులకు 3 ఫ్యాన్లు, ఎగ్జామ్ ప్యాడ్స్, నోట్ బుక్స్ మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.**అన్నప్రసాద వితరణ:** దామెర శ్రీహరి మెడికల్ షాప్ ముందు బాటసారులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. **అమ్మ ఆశ్రమానికి విరాళం:** అమ్మ ఆశ్రమంలో నివసించే వారి కోసం ఒక క్వింటా బియ్యం మరియు నిత్యవసర సరుకులను అందజేశారు. లయన్స్ క్లబ్ ఆర్.సి. దామెర సురేష్,జె.సి. నవీన్ కుమార్, డాక్టర్ యాదగిరి రెడ్డి,లావణ్య గోపాల్, డాక్టర్ రంజిత్ కుమార్,కృష్ణమూర్తి,వెంకటేశ్వర్లు సెక్రటరీ, ముదు రవీందర్ రెడ్డి ట్రెజరర్,వదినపల్లి శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీ,బోనగిరి శంకర్, కుమారస్వామి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే అజెండా.. 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా చెట్ల నరసింహ బరిలోకి

- మీ ఆశీర్వాదం...మీ దీవెనలతోనే... మీసేవకుడిగా ముందుకు వస్తున్న..
- ఓటు వేసే బాధ్యత మీది... అభివృద్ధి చేసే చూపే బాధ్యత నాది.





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 04:** ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లో అడుగుపెట్టి, వార్డు అభివృద్ధే తన ధ్యేయమని చెబుతున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు చెట్ల నరసింహ షాద్‌నగర్ పురపాలక ఎన్నికల్లో 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలోకి దిగారు.ప్రజల ఆశీర్వాదం, అభిమానుల మద్దతుతోనే పోటీ చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.గతంలో ఆయన సతీమణి చెట్ల పావని మాజీ కౌన్సిలర్‌గా పనిచేసిన సమయంలో వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సదుపాయాలు, కాలనీల మౌలిక వసతుల అభివృద్ధిలో ప్రత్యేక శ్రద్ధ చూపడంతో ప్రజలలో మంచి పేరు సంపాదించారు.అదే అభివృద్ధి పనులే తమను మళ్లీ గెలిపిస్తాయని నరసింహ ధీమా వ్యక్తం చేస్తున్నారు.సమస్యలు ఒకటి పరిష్కారమైతే మరొకటి వస్తూనే ఉంటాయి. వాటిని పరిష్కరించేందుకు నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన అన్నారు.వార్డులో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత తనదని, ఓటు వేసి గెలిపించే బాధ్యత ప్రజలదని గుర్తు చేశారు.ఇప్పటికే కాలనీల్లో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, గడపగడపకు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన తెలిపారు ప్రజాబలం, అభిమానుల ఆశీర్వాదంతో తప్పక విజయం సాధిస్తానన్న విశ్వాసం వ్యక్తం చేశారు. గెలిపించి సేవ చేసే అవకాశం కల్పించాలని వినమ్రంగా అభ్యర్థించారు.బిఆర్ఎస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్న చెట్ల నరసింహకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ...వార్డు ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం సంపాదించారు. కాలనీవాసులు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అభ్యర్థించారు.

# టిఆర్ఎస్ అభ్యర్థి రుద్రవరం యాదయ్య గెలుపు ఖాయం

- ఒకటో వార్డు ఇంచార్జ్ పోషబోయిన మల్లేశం

టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రామన్నపేట





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 4:** చిట్యాల మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో నిమగ్నమయ్యారు నాడు కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తుకు చేస్తూ స్థానిక మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య చిట్యాలను కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన మాట వాస్తవం ఓటర్లు ఒక్కసారి ఆలోచించి కారు గుర్తుకు మాత్రమే ఓటు వేయాలని ఒకటవ వార్డులో కౌన్సిలర్ రుద్రవరం. యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించిన ఒకటవ వార్డ్ ఇంచార్జ్ పోషబోయిన. మల్లేశం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రామన్నపేట ఈ కార్యక్రమంలో ఎన్నారం మాజీ సర్పంచ్ మెట్టు. మహేందర్ రెడ్డి జనంపల్లి ఉపసర్పంచ్ చొప్పరి నరసింహ గట్టు నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# మహబూబ్ నాయక్ తండా గ్రామపంచాయతీలో నూతన నర్సరీ ఏర్పాటు

- గ్రామ సర్పంచ్ మంజుల -మీటు నాయక్
- ఉప సర్పంచ్ బట్టు సురేష్ కుమార్ నాయక్






**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని మహబూబ్ నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన నర్సరీని కొబ్బరికాయ కొట్టి మొదలుపెట్టిన గ్రామ సర్పంచ్ మంజుల మీటు నాయక్‌మహబూబ్ నాయక్ తండ గ్రామపంచాయతీలో నూతనంగా ఏర్పాటుచేసిన నర్సరీని కొబ్బరికాయ కొట్టి మొదలుపెట్టిన గ్రామ సర్పంచ్ బానోతు మంజుల మీటు, ఉప సర్పంచ్ బట్టు సురేష్ కుమార్ నాయక్ ఏపీ వో జాకప్, టెక్నికల్ అసిస్టెంట్ చాగంటి యాకాతం మరియు కారోబార్ భూక్య నరేష్ నర్సరీ లో పనిచేస్తున్న సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో నిమగ్నమైన టిఆర్ఎస్ అభ్యర్థులు

**రెండో వార్డ్‌లో షేక్ షబానా**

**అజీమ్ గెలుపు ఖాయం**

**రెండో వార్డ్ ఇంచార్జ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ సర్పంచ్ పల్లివాడ**





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 5:** చిట్యాల మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో నిమగ్నమయ్యారు నాడు కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తుకు చేస్తూ స్థానిక మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య చిట్యాలను కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన మాట వాస్తవం ఓటర్లు ఒక్కసారి ఆలోచించి కారు గుర్తుకు మాత్రమే ఓటు వేయాలని రెండవ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి షేక్ షబానా అజీమ్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించిన రెండో వార్డ్ ఇంచార్జ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ ఈ కార్యక్రమంలో ఎండి గౌస్ కోనూరు శివకుమార్ రావుల వెంకన్న కర్రె శ్రీనివాస్ పావిరాల నరసింహ మాదాసు పరమేష్ జటాంగి వెంకన్న పావిరాల లివేందర్ తదితరులు పాల్గొన్నారు

# తాపీ మేస్త్రిని పరామర్శించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 4:** నకిరేకల్ మున్సిపల్ కేంద్రం బాబన్ సాహెబ్ గూడెం కి చెందిన ఎండి. అస్గర్ ( తాపీ మేస్త్రి ) ఇటీవల శస్త్ర చికిత్స చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించినదైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో మున్సిపల్ 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటెపాక నాగయ్య,సుధాకర్,సైదులు, వినయ్, రాజశేఖర్,సతీష్,మహేష్, నాగరాజు, గిరి మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరలను ఆశీర్వదించిన చెరువు ముందరి తండ గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ -శ్రీనివాస్.



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సూరిపల్లి గ్రామం రాంపూర్ తండకి చెందిన భుక్య లక్ష్మీ కిషన్ నాయక్ ల కనిష్ట పుత్రుడు చి " రాజేందర్ – దివ్య ల వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన చెరువు ముందరి తండ గ్రామ సర్పంచ్ కున్సోత్ మంగమ్మ– శ్రీనునాయక్ ఉప సర్పంచ్ మూడు మంగమ్మ రాజేందర్,కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మూడు రాంబాబు, మరియు కున్సోత్ బాబా, మోహన్,వెంకన్న గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రచారంలో నిమగ్నమైన టిఆర్ఎస్ అభ్యర్థులు

- 12వ వార్డులో మెండేసుజాత సైదులు గెలుపు ఖాయం
- 12వవార్డ్ ఇంచార్జ్ కన్నెబోయిన బలరామ్ యాదవ్





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 4:** చిట్యాల మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో నిమగ్నమయ్యారు నాడు కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తుకు చేస్తూ స్థానిక మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య చిట్యాలను కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన మాట వాస్తవం ఓటర్లు ఒక్కసారి ఆలోచించి కారు గుర్తుకు మాత్రమే ఓటు వేయాలని 12వ వార్డులో కౌన్సిలర్ మెండే సుజాత సైదులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించిన 12వ వార్డు ఇంచార్జ్ కన్నెబోయిన బలరామ్ యాదవ్ ఆవుల ఆనంద్ బెల్లి తిరుమలేశ్ వెంకన్న జాల ప్రకాష్ పున్న వెంకటేష్ జటాంగి వెంకన్న సాగర్ల పవన్ కుమార్ కన్నెబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# గొల్లపల్లి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు: మండల వైద్యాధికారి డాక్టర్ సుమన్





**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల వైద్యాధికారి డాక్టర్ సుమన్ వారి ఆధ్వర్యంలో గొల్లపల్లి గ్రామంలో "వైద్య శిబిరం" ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా 115 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగినవి, ఇందులో భాగంగా 11మందికి రక్త నమూనా పరీక్షలు చేయడం జరిగింది. మరియు గొల్లపల్లి గ్రామంలో వైద్య సిబ్బంది ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగినది. మరియు 'ఫ్రైడే డ్రై డే' పాటించే విధంగా ప్రజలను అప్రమత్తం చేయడం జరిగినది. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగినది. సీజనల్ వ్యాధులకు ( జ్వరం దగ్గు, జలుబు, ఆయాసం మొ॥) సంబంధించినటువంటి సమస్యలు వచ్చినట్టయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ రాహుల్ , హెల్త్ అసిస్టెంట్ రవిచంద్ర రెడ్డి మరియు నాగలక్ష్మి, ఆశలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- హనుమకొండ జిల్లా భీమారంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో సామాజిక న్యాయ దినోత్సవం- ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**తొలి అక్షరం/హన్మకొండ,ఫిబ్రవరి 04 :** ప్రతి సామాజిక వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమారం లో ఉన్న ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహం (ధర్మసాగర్) లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సమాజం లోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, విద్యా సంస్థలు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. వెనుకబడిన, అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, విద్యా కార్య క్రమాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. బాలికలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని అన్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం సాధించిన తర్వాతనే బాలికలు వివాహం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులతో సామాజిక న్యాయం, సమానత్వం, సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహ స్వామి, హసన్ పర్తి తహసిల్దార్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సంపూర్ణ, వసతి గృహ వార్డెన్ ప్రియాంక, అధ్యాపకులు, కళాశాల వసతిగృహం విద్యార్థినులు పాల్గొన్నారు.

# 2వ వార్డులో కాంగ్రెస్ దూకుడు...

- బచ్చల నరేష్‌కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మద్దతుగా ప్రచారం
- యువ నాయకత్వానికి కాంగ్రెస్ ప్రాధాన్యం
- బచ్చల నరేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపు
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రచారంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి04:** షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ రెండో వార్డులో విజయంపై గట్టి నమ్మకంతో ప్రచారాన్ని వేగవంతం చేసింది. పార్టీ బలపరిచిన యువ అభ్యర్థి బచ్చల నరేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజలను కోరారు. ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆయన, అభ్యర్థిని ప్రజలకు పరిచయం చేస్తూ అభివృద్ధి హామీలను వివరించారు.చిన్న వయసులోనే ప్రజాసేవ పట్ల అంకితభావంతో ముందుకు వస్తున్న నరేష్‌కు ఈ బాధ్యత దక్కడం గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.యువతకు అవకాశం ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. సేవ చేయాలనే తపన ఉన్న నాయకుడే ప్రజల మనసులు గెలుస్తాడని అన్నారు.ప్రస్తుతం రెండో వార్డులో కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను వివరించడంతో పాటు ప్రజల సమస్యలు తెలుసుకుంటు న్నారు. గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలతో ఓటర్లను ఆకర్షిస్తున్నారు. బచ్చల నరేష్ మాట్లాడుతూ...వార్డు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. మౌలిక సదుపాయాలు, తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం, యువతకు ఉపాధి అవకాశాలే నా అజెండా అని తెలిపారు. సేవే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో జరిగిన ప్రచారానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత భారీగా హాజరై మద్దతు తెలిపారు. ఈసారి రెండో వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# దశదిన కార్యక్రమానికి హాజరై చిత్ర పటానికి పూలువేసి శ్రద్ధాంజలి ఘటించిన నెక్కొండ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఇటీవల మరణించిన ఆకులపెల్లి రజిత వారి దశదిన కార్యక్రమానికి హాజరై వారి కుటుంబానికి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, 5000 రూపాయలు నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ 2000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందచేసిన నెక్కొండ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారం నిర్వహించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి నర్సంపేట మున్సిపాలిటీపరిధిలో గల మహేశ్వరం గ్రామ 13వార్డ్ మరియు 14వ వార్డ్ మరియు 15వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకై ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించి తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి పనులు నర్సంపేట నియోజకవర్గం లో శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి నియోజకవర్గాన్ని 80 కోట్ల రూపాయలతో చేస్తున్నాఅభివృద్ధి గురించి ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ను భారీ మెజారిటీ తో గెలిపించాలి అని ప్రజలను కోరిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, వారి వెంట నర్సంపేట పిఏసిఎస్ చైర్మన్ రమణ రెడ్డి, నెక్కొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,బొమ్మెరబోయిన రమేష్,గుజ్జుల మాధవరెడ్డి, చల్లా రగోత్తం రెడ్డి,మహ్మద్ పాషా తదితరులు ప్రచారం లో పాల్గొన్నారు



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

● విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న గవ్వ జ్యోతి ఎంఈఓ రామన్నపేట





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 5:** రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల నందు పరిపాలన స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగినది విద్యార్థులు జిల్లా కలెక్టర్ స్థాయి నుంచి టీచర్స్ స్థాయి వరకు ఒక్కొక్కరు ఒక్కొక్క సబ్జెక్టును ఎంచుకొని వారి యొక్క భవిష్యత్తులో తాము ఇలాంటి రంగాన్ని ఎంచుకోవాలి అని ఒక్కరోజు వారు పాఠశాలలో ఉండడం చాలా గొప్ప విషయమని రామన్నపేట ఎంఈఓ గవ్వజ్యోతి తెలిపినారు అనంతరం విద్యార్థులను అభినందించి వారికి బహుమతులు అందజేసినారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వెన్నెల ఏందమ్మ ఇది..




**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 5 :** తుపాకీ పేల్చినోన్నే బ్యాండేజ్ కట్టమన్నట్టున్నదినీ యవ్వారం..ఇంతకాలంఅభిమానం కురిపించిన హృదయాలను మెలిపెట్టావ్ కదమ్మా..వెన్నెల ఏందమ్మ ఇది..గొంగడి భుజాల మీద వేసుకోగానే వారసత్వం రాదమ్మ ఆశయాల ఆత్మగౌరవాల బరువును మోసినప్పుడేవారసత్వం సొంతమైతది.. ఇదేలా మిస్సయ్యావమ్మ?వెన్నెల ఏందమ్మ ఇది..పేరు పెట్టియ్యడానికి అంత తొందరెందుకో.. అభిమానించేటోడుఅధికారంలోకి రాకపోవా? వేటగాన్నే సంతాపం పలకమన్నట్టున్నదినీ ఆత్రం..వెన్నెల ఏందమ్మ ఇది.. లొంగిపోయి నోళ్ళను ఆదుకోమ్మనిఆరాటపడుతున్నవ్..మరిచంపబడ్డోళ్ళ సంగతెందుకు అడుగుతలేవమ్మ.. ఇది నేర్పలేదానీ వారసత్వం – **డాక్టర్ ఫిరోజ్**

# స్మశాన వాటికలో మొక్కలు నాటిన ఎంపీడీవో

**శెట్టిపల్లి నాగేశ్వరరావు సేవలు అభినందనీయం.**

**తొలి అక్షరం/ఏన్కూర్ ఫిబ్రవరి 4:** తల్లిదండ్రుల పేరుతో ట్రస్టు ఏర్పాటు చేసి ఏన్కూరు మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ప్రముఖ వైద్యులు శెట్టిపల్లి నాగేశ్వరరావు సేవలు అభినందనీయమని ఎంపీడీవో పి.భాగ్యశ్రీ అన్నారు. శెట్టిపల్లి నారాయణ, బసవమ్మ ట్రస్టు తోపాటు వైద్యసేవలో నాగేశ్వరరావు 25 వసంతలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏన్కూరులోని హిందూ శ్మశానవాటికలో బుధవారం 200 మొక్కలు నాటారు. గత నెల రోజులుగా సుమారు 2 లక్షల ఖర్చుతో అడవిలా ఉన్న శ్మశాన వాటికను బాగు చేయించారు. నాలుగు ఎకరాల్లో పొదల తొలగింపు, చదును చేయడం, గ్రామానికి వెళ్లే రహదారి ముళ్లపొదలు తొలగింపు చేపట్టారు. అందులో భాగంగానే శ్మశాన వాటికలో పండ్లు, పూల మొక్కలు నాటించారు. అంతకు ముందు మండలంలో ప్రతి ఇంటికి, 50 ప్రభుత్వ పాఠశాలలకు కొబ్బరి మొక్కలు పంపిణీ, రహదారుల వెంట మొక్కలు నాటడం వంటి వాటితో లక్షకు పైగా మొక్కలు అందించారు. కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలను అభివృద్ధి చేశారు. సొంతూరు కేసుపల్లిలో రూ.20లక్షలతో ప్రభుత్వ పాఠశాల భవనం, గ్రంథాలయం, త్రాగునీటి బోరు, చెరువు పూడిక తీయడం పనులు చేశారు. వైద్యుడిగా రోగులకు



సేవ చేయడంతోపాటు మండలంలో పర్యావరణ పరిరక్షణకు అనేక సేవలందిస్తున్నారు. ఆయన స్ఫూర్తి తో గ్రామాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ప్రజలు కోరుతున్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి బజారు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ట్రస్టు సభ్యులు కడియాల కోటేశ్వరరావు, కొవ్వూరి నాగేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు షురూ

● **ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు**

**: సర్పంచ్ అజ్మీర సురేష్ నాయక్**

**తొలి అక్షరం/ఏన్కూర్ ఫిబ్రవరి 4:** ఏన్కూరు మండలం రేపల్లెవాడ గ్రామంలోని మురుగు కాల్వల్లోని పూడిక మట్టి తీస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిలు మరియు కూలీలునూతన సర్పంచ్ అజ్మీర సురేష్ నాయక్ తమ గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు ప్రారంభించారు. మొదటి విడతలో భాగంగా గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని తొలగిస్తూ మురుగుకాల్వలను శుభ్రం చేస్తూ పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమయ్యారు. ఎలాగైనా రేపల్లెవాడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పనులను వేగవంతంగా చేశారు.అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యం గా గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. **ప్రస్తుతం చేపడుతున్న పనులు..** కాలనీల్లోని మురికి కాల్వల్లో, రోడ్లకు ఇరుపక్కల పేరుకుపోయి ఉన్న పారిశుద్ధ్య సిబ్బంది మరియు కూలీలు శుభ్రపరిచారు ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయి పలు సమస్యలు నెలకొన్నాయి.పదవి చేపట్టగానే వారికి అనేక సమస్యలు స్వాగతం పలికినప్పటికీ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. వీటితో పాటు గ్రామాల్లో మంచినీటి వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండగా ప్రతి ఇంటికి నల్లా నీరు అందించే విధంగా కొత్త పైపులైన్లు వేయించి వేసవి కాలంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ఉన్న నీటిని సద్వినియోగం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజల మధ్యన ఉంటూ గ్రామ అభివృద్ధి పనులు చేస్తున్నసర్పంచ్ అజ్మీర సురేష్ నాయక్ ను గ్రామస్తులు కొనియాడుతున్నారు.

**గ్రామాభివృద్దే లక్ష్యం** గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నా, మురికి కాల్వల్లో పెరిగిన పిచ్చిమొక్కలను, పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని తొలగిస్తున్నాం. దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా ఉండేందుకు బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నాం. లీకైన పైపులైనను సరిచేసి కలుషితం లేని స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నాం. అని తెలియపరిచారు




# అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకి దుస్తుల పంపిణీ

**- చేసిన బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్, ఉప సర్పంచ్ ఎర్ర సుజాత రాజు.**



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 4:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజర్ పల్లి గ్రామ పంచాయతీ లోని ధర్మ తండాలో అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు దుస్తులు మరియు పోషకాహార కిట్లను పంపిణీ చేయడం జరిగిందిసర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్ మాట్లాడుతూ నేటి బాల,బాలికలే రేపటి భావి భారత పౌరులు. అనంతరం పాఠశాలలో మౌలిక వసతులు మరియు వంట సామాగ్రి అన్ని పరిశీలించడం జరిగింది. వార్డ్ మెంబర్స్ మౌనిక రాజు, స్వాతి అనిల్ తీన్మార్ భాస్కర్,రాజేష్ మరియు పాఠశాల సిబ్బంది తండా వాసులు తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# దశదిన కర్మ కార్యక్రమంలో ఆర్థిక సహాయం: సర్పంచ్ అజ్మీర సురేష్ నాయక్



**తొలి అక్షరం/ఏన్కూర్ ఫిబ్రవరి 4:** ఏన్కూరు మండలం రేపల్లె వాడ గ్రామానికి చెందిన అజ్మీర కుమార్ సతీమణిఅజ్మీర కవిత దశదినకర్మ కార్యక్రమాల్లో రేపల్లెవాడ సర్పంచ్ అజ్మీర సురేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నిమ్మల నరేందర్, అజ్మీర బాలకృష్ణ, భూక్యా నరసింహారావు అజ్మీర బద్రు బద్దెల భాగ్యరాజు తంబళ్ల సామేలుఅజ్మీర గణేష్ రాచబంటి అబి యాదవ్ . పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చేయూత ఆర్థిక సహాయం చేయడం జరిగిందివారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# దేశ రక్షణ నుంచి ప్రజా సేవ వరకు 10వ వార్డ్ అభివృద్ధే లక్ష్యంగా భాగ్యలక్ష్మి హరి భూషణ్ పటేల్ సన్నద్ధం



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 04:** దేశ సరిహద్దుల్లో 18 ఏళ్ల పాటు కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించిన కుటుంబంద ఇప్పుడు అదే సేవా స్ఫూర్తిని ప్రజల మధ్య కొనసాగించాలనే సంకల్పంద ఇదే 10వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి భాగ్యలక్ష్మి హరి భూషణ్ పటేల్ రాజకీయ రంగ ప్రవేశానికి అసలైన ప్రేరణ.షాద్‌నగర్ పురపాలక ఎన్నికల్లో బీజేపీ పార్టీ మద్దతుతో 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలోకి దిగిన భాగ్యలక్ష్మి, తన కుటుంబం దేశ సేవలో గడిపిన కాలాన్ని గర్వంగా గుర్తుచేసుకున్నారు. ఆమె భర్త హరి భూషణ్ పటేల్ 18 సంవత్సరాల పాటు దేశ రక్షణలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ సైన్యంలో సేవలందించారు.దేశానికి అంకితభావంతో పనిచేసిన ఆ సేవా తత్వం, ఇప్పుడు ప్రజా సేవగా మారాలని ఆమె నిర్ణయించుకున్నారు.దేశాన్ని కాపాడిన కుటుంబంద ఇప్పుడు వార్డును అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మీ ముందుకు వచ్చామన్నారు. రాజకీయాలు తనకు పదవుల కోసం కాదని, ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపడమే అసలు లక్ష్యం అని స్పష్టం చేశారు.కాలనీల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, మహిళలువృద్ధుల సంక్షేమం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.ప్రజల ఇంటి వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా సేవ చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. మీ మద్దతుతోనేడ మీ ఆశీర్వాదంతోనే ఈ బరిలోకి దిగాను. ఆదరించి అక్కున చేర్చుకోండి. సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని విజ్ఞప్తి చేశారు.

# దేశం కోసం ధర్మం కోసం బీజేపీ కి ఓటు వేయండి

**వారసత్వ రాజకీయాలకు ముగింపు పలుకుదాం**

**అన్ని వర్గాల అభివృద్ధి ఒక బీజేపీ తోనే సాధ్యం**

**15వ వార్డ్ బీజేపీ అభ్యర్థిని గెలిపించండి" వార్డ్ అభివృద్ధి సహకరించండి**

**ఎంకనోళ్ల వెంకటేష్" బీజేపీ ఎస్సీ అభియాన్ ప్రముక్" వార్డ్ ఇంచార్జ్**







**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి04:** మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపర్చిన అభ్యర్థి పి రాజేశ్వరి వార్డ్ 15 లో బీజేపీ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన బీజేపీ షాద్ నగర్ మున్సిపాలిటీ బీజేపీ ఎస్సీ అభియాన్ ప్రముక్ మరియు వార్డ్ ఇంచార్జ్ ఎంకనోళ్ల వెంకటేష్ ఎంకనోళ్ల వెంకటేష్ " ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం,,షాద్ నగర్ మున్సిపాలిటీ ప్రగతి కోసం బీజేపీ పార్టీ అభ్యర్థి పి రాజేశ్వరి నీ గెలిపించాలని వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలకాలని,అన్ని వర్గాల అభివృద్ధి ఒక బీజేపీ తోనే సాధ్యం అని తెలిపారు మహిళలకు పెద్ద పీట వేస్తున్న బీజేపీ మహిళలకు 33/ శాతం రిజర్వేషన్లు కల్పించిందని,ఈ దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని రాజకీయంగా వారు ముందుకు రావాలని పిలుపునిచ్చారు15 వర్డ్ లో గతంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని బీజేపీ పార్టీ అభ్యర్థి పి రాజేశ్వరి నీ గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ




**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 04:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ క్రిస్టియన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ నిర్వహించడం జరిగింది జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 25వేల నోట్ బుక్స్ పంపిణీలో భాగంగా క్రిస్టియన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పంపిణీ చేయడం బుక్స్ కమిటీకి ఆర్థికంగా సహకరించిన వ్యాపారవేత్త షాద్నగర్ ఆకుల కృష్ణయ్యకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బుక్స్ కమిటీ చైర్మన్ ఫరూక్నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ, ఫరూక్నగర్ మండల మాజీ అధ్యక్షులు అనుమారి మురళీధర్ సామాజిక కార్యకర్త నీల రవీందర్ బుక్ కమిటీకి ఆర్థికంగా సహకరించిన వ్యాపారవేత ఆకుల కృష్ణయ్య ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ తనిఖీల్లో పట్టుబడిన వాహన దారుడుకి 30 రోజులు జైలు శిక్ష



**తొలి అక్షరం/హన్మకొండ,ఫిబ్రవరి 04:** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన శివరాత్రి దేవయ్య అనే వ్యక్తి గత రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో మద్యం సేవించి వాహనం నడుపుతూ 11 వ సారి పోలీసులకు చిక్కడం తో ట్రాఫిక్ పోలీసులు సదరు వాహనదారున్ని బుధవారం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, సదరు వ్యక్తిని (30)రో జులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్. ఫాతిమా చిన్నప్ప తీర్పు వెల్లడించినట్లుగా కాజీపేట ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్న తెలియజేశారు.

